## ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం. 110

# కల్వరిని ప్రతిదినము తప్పక జ్ఞాపకము చేసుకోవాలి

## Calvary Should be remembered Everyday!

పరి. యోహాను 19:30, "అది సమాప్తమైయున్నదని యేసు చెప్పెను".

దానిని గూర్చి దేవుని యొక్క ప్రవక్త ఏమి చెప్పియున్నాడో వినండి:

ప్రతిరోజు మనము కల్వరిని జ్ఞాపకముంచుకొనవలెను. దానిని గూర్చి మనము ఎంతో వినియున్నాము, దానిని గూర్చి మనము ఎంతో చదివియున్నాము. కాలము యొక్క ప్రారంభము నుండి బోధకులు దానిమీద ఉపదేశించియున్నారు. యుగములన్నిటి గుండా గాయకులు దానిని గూర్చి బోధించియున్నారు. అది కనీసము ఎన్నడైనా సంభవించక ముందు ప్రవక్తలు దానిని గూర్చి ముందుగా చెప్పియున్నారు (కీర్తనలు 22:1-18; యెషయ 50:6; 53-1-12), మరియు ఈ దినము యొక్క ప్రవక్తలు అది సంభవించి యున్నప్పుడు దానివైపు వెనుకకు ఎత్తిచూపించారు. అది ఎలాటి ఒక ప్రాముఖ్యమైన దినమైయున్నదో.

ఎన్నడైనా దేవుడు ఉదయింపనిచ్చిన దినములన్నిటితో అది అత్యంత ప్రాముఖ్యమైన దినమైయున్నది.

ఈ దినమున సహితము అది ఎంతో ప్రాముఖ్యమైయున్నది. అత్యంత గొప్ప దినములలో ఒకటి, ఆ దినము అనగా మనకు భావము ఏమిటో మూడు వివిధమైన విషయములను చూద్దాము. మనము వందల విషయములను తీసుకొనగలము. అయితే కల్వరి అనగా మనకు భావము ఏమిటో, నేను ముఖ్యమైన మూడు విషయములను నేను సరిగ్గా ఎన్నుకొనియున్నాను, కొన్నిక్షణములు మనము దానివైపు చూద్దాము. మరియు నేను ప్రార్థనచేయునది ఏమనగా, అది ఇక్కడయున్న ప్రతి పాపిని దోషిగా తీర్పు తీర్చుతుంది, అది ప్రతి పరిశుద్ధుని అతని మోకాళ్ళ మీదికి నడిపిస్తుంది, మరియు ప్రతిరోగికి దేవుని యందలి విశ్వాసమును రేపి ఇక్కడ నుండి స్వస్థపడి వెళ్ళునట్లుగా చేస్తుంది, ప్రతిపాపిని రక్షిస్తుంది, ప్రతి వెనుకకు జారిని వ్యక్తిని తనకుతాను సిగ్గుపడునట్లుగా చేస్తుంది, మరియు ప్రతిపరిశుద్ధునికి నూతనమైన

నిరీక్షణను మరియు నూతనమైన పట్టుదలను ఇస్తుంది. కల్వరి మనకు అర్థము నిచ్చు ఒక గొప్ప ప్రాముఖ్యమైన సంగతిఏమనగా, లోకమునకు పాపము యొక్క ప్రశ్న ఒకేసారిగా అది పరిష్కరించ బడియున్నది (1యోహాను 3:9, 5:18). మనిషి పాపమును బట్టి దోషిగా కనుగొనబడ్డాడు, మరియు ఏ మనిషియూ జరిమానాను చెల్లించలేని పాపమే జరిమానాయై యున్నది. (రోమా 3:23-27), ఆ పాపము యొక్క జరిమానా ఎంతగొప్పదై యున్నదనగా, ఏ ఒక్కరూ కూడా దానియొక్క జరిమానాను చెల్లించలేకపోయారు (రోమా 3:23-27), దేవుడు దానిని ఆ మార్గములోనే దానిని నిర్ణయించి యున్నాడని నేను నిజముగా నమ్ముతాను, అదేమనగా ఆ జరిమానా ఎంత గొప్పగాయున్నదనగా ఏమనిషియు దానిని చెల్లించలేదు, కాబట్టి ఆయనయే దానిని స్వయముగా చేయగలడు (యెషయ 53:4-5; హెబ్రీ 2:14-16).

ఇప్పుడు, పాపముయొక్క జరిమానా మరణమైయున్నది (రోమా 6:23). మరియు మనమందరము పాపములో పుట్టి, అతిక్రమములో రూపుదిద్దబడి, అబద్ధములాడుచూ లోకములోనికి వచ్చియున్నాము, (యెషయ 64:6; రోమా 3:4; కీర్తనలు 116:11). అందుచేత, మనలో ఏ ఒక్కరము యోగ్యులముకాదు, అంతేకాదు భూమిమీద యోగ్యుడైన వానిని వారు కనుగొనలేకపోయారు (ప్రకటన 5:1-5).

పాపము భూమిమీద ప్రారంభించపడలేదు. పాపము పరలోకములో ప్రారంభమైనది. ఎ లూసిఫర్, దయ్యము, వాడు ఎన్నడైన భూమిని తాకకముందు వాడి అవిధేయతచేత వాడు ఒక దోషిగా తీర్పుచేయబడిన ఒక జీవియైయున్నాడు. పాపము పరలోకములో ప్రారంభమైనది. అక్కడ దేవుడు మనుషులను యుంచి యున్నట్లుగానే దేవదూతలను కూడా అదే ఆధారముపై యుంచియున్నాడు. జీవవృక్షము; మరియు మంచిచెడ్డల తెలివినిచ్చు. 'వృక్షము, అక్కడ మనిషి తనయొక్క ఎన్నికను చేసికొంటాడు (ఆది 2:15-17), మరియు లూసిఫర్కు ఈ ఎన్నికను చేసికొనుటకు ప్రాముఖ్యత ఇయ్యబడినపుడు, వాడు దేవుడు కలిగియున్నదానికంటే ఎక్కువ కావాలని కోరుకొన్నాడు. అదే సమస్యను ప్రారంభించి యున్నది (యెషయా 14:12-15బీ యెహె 28:11-17).

మొదటగా ఆ దినమనగా భావమేమిటో తప్పక మీరుదానిని వెదకవలసి యున్నది. రెండవదిగా, ఆ దినము మనకు ఏమిచేసియున్నదో మనము తప్పక చూడాలి. ఇప్పుడు, మూడవదిగా, మనము తప్పక ఆ దినమువైపు చూచుటకు ఏమిచేయవలసియున్నదో, మనము తప్పక ఏమి చేయవలసియున్నదో మనము చూడాలి.

మొదటగా, మనము తప్పక దానిలోనికి చూడాలి, కారణము అది గొప్పదినమై యున్నది. దినములన్నిటిలో అతిగొప్పదినమై యున్నది. పాపమునకు వెల పరిష్కరించబడి యున్నది. సాతాను యొక్క శక్తి విరుగగొట్టబడియున్నది (కొలస్సీ 2:13-15; అది3:15). మరియు ఇప్పుడు, దానికి ప్రతిఫలముగా మనము తప్పక ఏమి చేయవలసియున్నదో మనము చూడాలి.

ఇప్పుడు, దానికి ప్రతిఫలముగా, ఆ దినమున యేసు కల్వరిలో చనిపోయి నప్పుడు, ఆయన పాపములకొరకు వెలను చెల్లించియున్నాడు. అయితే వెల చెల్లించుటయే కాకుండా, ఆయనను మనము వెంబడించుటకు ఒక మార్గమును సిద్ధపర్చెను (హెబ్రీ 10:19-23). ఏలయనగా మనము, పడిపోయిన ఆదాముగా యుండి, ఇప్పుడు అతడు విమోచించబడి యున్నాడు. మొదటి ఆదామును ఆత్మనడిపి యున్నట్లుగా, ఆత్మద్వారా అతడు సమస్త ప్రకృతిపై ఆధిపత్యమును కలిగియున్నాడు... (1కొరింథీ 15:45-50), అప్పుడు మనము, నేల మీద నరుడు, కల్వరిలో ఆ దినమునుండి విమోచించబడియున్నాడు. ఆయనను వెంబడించే వచ్చును.

అదే కల్వరి నీకు భావము నిచ్చుచున్నదిబీ రాజమార్గముమీద (యెషయ 35:8)- నీ కొరకు ఆ దినమున దారి తెరువబడియున్నది.

ఇప్పుడు, కల్వరిలో ఆయన చనిపోయినపుడు, ఆయన ఒక మార్గమును సిద్ధము చేసెను. ఆయన తన ఆత్మను అప్పగించి, నీవు మరియు నేను జీవించుటకు గాను తిరిగి భూమిమీదకు పరిశుద్ధాత్మను పంపియున్నాడు (లూకా 24:48-10), అదే కల్వరి అనగా భావము, అదియే మనము ఆయనను వెంబడించుట.

మొదట, దానిలోనికి చూద్దాము. అది మనకొరకు ఏమిచేసియున్నదో చూద్దాము, మరియు ఇప్పుడు దానిని గౌరవించుటకు మనము తప్పక ఏమిచేయవలసి

యున్నదో చూద్దాము. నీవు మరియు నేను తప్పక ఏమిచేయవలసియున్నది? ఇప్పుడు, మనమంటాము, “మంచిది, నేను దానిని మెచ్చుకొంటాను. అది చాలా బాగున్నది. అయితే మనము దానిని తప్పక అంగీకరించవలసియున్నది. మరియు దానిని అంగీకరించుటకు, ఆయన యొక్క వ్యక్తిత్వమును (క్రీస్తును) మన హృదయములలోనికి మనము అంగీకరించవలసియున్నది (యోహాను 1:12-13బీ 17:3). అప్పుడు మనము పాపము నుండి స్వతంత్రులమవుతాము. (రోమా 8:1-2), అందుచేత, మన మీద ఏమాత్రము అతుకబడిన పాపపు ముక్కలు వ్రేలాడుటలేదు. సరిగ్గా మనము ఎన్నడూ పాపము చేయనివారముగా యున్నాము... (రోమా 6:15-18బీ గలతీ. 3:13) పరిపూర్ణమైన అర్పణ మనలను పరిపూర్ణము చేసియున్నది (హెబ్రీ 10:10,14). ఏలయనగా యేసు అన్నారు. “మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా యుండెదరు (మత్తయి 5:48), అలాగైతే అక్కడ ఏమాత్రము చేయబడవలసినది ఏమియులేదు. అయితే దేవుని యొక్క సముఖములో మనము పరిపూర్ణము చేయబడి యున్నాము.

ఇప్పుడు, అక్కడే మనము మనయొక్క స్థానమును పోగొట్టుకొనియున్నాము. మనము గమనించికపోయినట్లైతే, మనము ఇదివరకు ఏమైయుండినామో అనిచూచుటకు ప్రయత్నము చేసినట్లైతే; మరియు మనము గతములో ఏమై యున్నామో అని చూచినంతవరకు, బలి అర్పణ ఏ భావమును మనకు ఇవ్వదు. ఓ, మీరు దానిని చూడలేరా, సంఘమా? నేను దానిమీద పని చేయలేను. నేను చేయలేను. మరియు నీవును పనిచేయలేవు. అక్కడ ప్రయత్నము చేయవలసిన పనిలేదు. నీవు ప్రారంభములోనే తప్పిపోయియున్నావు. నీవు ఏమిచేసి యున్నావో అని చూసినంతవరకు. అయితే నీవు ఏమిచేసియున్నావో దానివైపు చూడవద్దు, అయితే కల్వరిలో ఆ దినము ఏమిచేసియున్నదో దానివైపు చూడుము.

అది నీయొక్క వెలను చెల్లించినది (1పేతురు 18:20), అది ప్రశ్నను పరిష్కరించి యున్నది. మీ పాపములు రక్తమువలె ఎర్రనివైనను, కెంపువలె ఎర్రనివైనను, అవి గొర్రె బొచ్చువలె తెల్లనివగును (యెషయ 1:18). అప్పుడు నీరు పాపములేదు. నీవు పరిపూర్ణముగా పాపములేని వాడవవుతావు. నీవు ఏమి చేసియున్నప్పటికి, లేక నీవు ఏమిచేసినను, నీవు ఇంకనూ పాపములేనివాడవే, నీవు యేసు క్రీస్తును నీ స్వరక్షకునిగా

అంగీకరించినంతవరకు, నీ పాపములు క్షమించబడి యున్నవి. క్షమించబడినది ఏదైనను అది రద్దు చేయబడినవి. మరియు మర్చిపోబడినది (యిర్మీ31:34).

అలాగైతే అది నీకు ఏమిచేస్తుంది? ఆ స్థితి తరువాత అది నీకు ఇచ్చునదేమనగా, ఆయన చేసినట్లుగా ఆయనను వెంబడించునట్లుగా ఆయన ఆత్మను నీకిస్తుంది. తెత?దారుడు, కారణము ఇతరులు ముందుకు నిన్ను వెంబడించుచున్నారు.

ఆయన ఒకే మనిషియై యున్నాడు, పరిపూర్ణమైన మానవుడు. ఆయన తన ప్రాణమును ఇచ్చియున్నాడు, మరియు ఆయన మనకొరకు ఒక మాదిరిగా చేయబడ్డాడు. ఇప్పుడు, మనము తప్పక ఏమిచేయాలి. ఇప్పుడు, మొదటి విషయము నేను చెప్పునది. ఏమనగా: యేసు ఎన్నడూ తనకొరకు జీవించలేదు. ఆయన జీవితము ఇతరులకొరకు ఖర్చుపెట్టబడియున్నది. అది పరిపూర్ణముగా నిత్యజీవమై యున్నది. నీవు సంఘమునకు వెళ్ళుచున్నావని మరియు మంచికార్యములు చేయుచున్నావని చెప్పుచున్నప్పుడు, అది మంచిదే. కాని నీవు నీ జీవితమును నీ కొరకు జీవిస్తున్నప్పుడు, నీకు నిత్యజీవము లేదు. నిత్యజీవము అనగా ఇతరుల కొరకు జీవించుటయే. (2 కొరింథీ 5:14-15; మత్తయి 25:31-40).

ఆయన దేవుని గొర్రెపిల్లలోనికి వచ్చినపుడు, అది దానిని ఋజువు చేసియున్నది (యోహాను 1:29). ఆయన నిత్యజీవము కలిగి జీవించియున్నాడు. ఏలయనగా ఆయన తనకొరకు జీవించలేదు. ఆయన ఇతరులకొరకు జీవించి యున్నాడు. మరియు నీవు ఆ దినమును స్వీకరించుటద్వారా నీవు నిత్యజీవమును స్వీకరించినపుడు, ఇక నీవు ఎంతమాత్రము నీకొరకు జీవించవు. నీవు ఇతరులకొరకు జీవిస్తావు (రోమా 14:7-8).

ఒకరు నాతో అన్నారు, “ఎవరైనను అలాటి చెడ్డపేరులతో నిన్ను పిలుస్తున్నప్పుడు నీవు ఎలా నిలబడగలవు? నీవు నీకొరకు జీవించుటలేదు. ఆ మనిషిని విమోచించగలుగు నట్లుగా నీవు ఇతరుల కొరకు జీవిస్తావు (1 యోహాను 5:16). మీరు కుమారులుగా మారతారు. మరియు దానిలోని ఇబ్బంది ఏమనగా, వారు కుమారులన్న సంగతిని సంఘము మర్చిపోయినది. మీరు కుమారులైయున్నారు. (గలతీ 4:5-6). మీరు క్రీస్తుయొక్క స్థానమును తీసుకొంటారు (2 కొరింథీ 5:20).

మీరు కుమారులైయున్నారుబీ కాబట్టి నీ కొరకు నీవు జీవించవద్దు; ఇతరుల కొరకు జీవించుము.

"మంచిది, బ్రెన్హాం సోదరుడా, అతడు నిశ్చయముగా ఒక మంచి వ్యక్తియై యున్నందున నేను అతని కొరకు జీవించగలను". అది అది కాదు. నిన్ను ద్వేషిస్తున్న మనిషికొరకు జీవించుము. నిన్ను చంపగోరే వ్యక్తికొరకు జీవించుము. అదే వారు ఆయనకు చేసియున్నది. వారు ఆయనను చంపియున్నారు. వారు రక్షించబడునట్లుగా ఆయన చనిపోయాడు. అదే నిత్యజీవమైయున్నది. దానిని నీవు నీ రొమ్ములోనికి పొందినపుడు, నీవు అప్పుడు పరలోకమును ఎదుర్కొనుచున్నావు. నీ సొంత వస్తువులను త్యాగము చేయుము, గొర్రె ఉన్నిని ఇచ్చినట్లుగా వారికి ఇమ్ము. నీవు మీదికి కల్వరి వైపునకు చూడుము.

ఇప్పుడే, గమనిచండి, గొప్ప కార్యములు, సంఘములో శక్తిని కలిగియుండుట, రోగులను ప్రార్ధన ద్వారా స్వస్థపర్చుట, దయ్యములను ప్రార్ధన ద్వారా వెళ్ళగొట్టుట మాత్రమే కాక, విశ్వాసులకు నిత్యజీవములో పాలు దయ చేయుటయై యున్నది. (యోహాను 14:12). జీవములో పాలును ఇచ్చుటకు పరిశుద్ధాత్ముడు సంఘము యొక్క హస్తముల లోనికి వచ్చుచున్నాడు. ఓ, అదే కల్వరి అనగా భావము. (1)

గొప్పకాపరి కొట్టబడినపుడు, ఆ గొప్ప గొర్రెల- ప్రవక్త అక్కడ వెనుక కొట్టబడి నపుడు, ఆయన అన్నాడు, "అది సమాప్తమైనది". (యోహాను 19:30), మరియు ఆ క్షణమందే, ఈ గొర్రెలకాపరి కొట్టబడిన వెంటనే, అది అంతయూ సమాప్తమైనది. పాపము పరిష్కరించబడి యున్నది, ఇక పాపము ఎంతమాత్రమును లేదు. వారు శుద్ధులైనారు. జరిమానా చెల్లించబడియున్నది. జీవగ్రంథములో ఏ విశ్వాసుల యొక్క పేర్లు వ్రాయబడి యున్నవో, జగత్తుపునాదికి ముందే నిర్ణయించబడిన వారు, యేసు అది సమాప్తమైనది. అని చెప్పిన క్షణమందే అది అంతయూ సమాప్తమైనది. ఆయన, ఆ గొప్పకాపరి, తన గొర్రెలకొరకు వచ్చియున్నాడు (యోహాను 10:14-18). అది సమాప్తమైయున్నది. దేవునియొక్క కుడిహస్తము, ఆయన రొమ్ము నుండి తీయబడినది, గాయపర్చబడినది. తరువాత ఈస్టరు ఉదయమున ఆయన దానిని తిరిగి ఇచ్చివేశాడు, ఆయన రొమ్మునకు దానిని తిరిగి లేపియున్నాడు, మరియు

నీ కొరకు మరియు నాకొరకు, వాక్యము యొక్క రూపములో, మనలను తిరిగి విమోచించుటకు, అసలైన ఏదెను నుండి, మనము తీసివేయ బడిన స్థలమునకు తీసుకొనివెళ్ళుటకు తన హస్తమును చాచియున్నాడు. దాచబడిన మర్మము ప్రవక్తయగు కాపరిద్వారా తన హృదయమునుండి బయలుపర్చబడినది. అది కాపరి ద్వారా బయలుపర్చబడియున్నది. ప్రవక్తయగు కాపరి.

ఆశ్చర్యముకాదు, ఆ దినమున కొండలు గంతులువేసి చప్పట్లుకొట్టినవి. ఆశ్చర్యము కాదు, పాపము దానియొక్క ముఖమును మూసుకొని సంతోషముతో కేకలు వేసియున్నది. (మత్తయి 27:45-53). ఆశ్చర్యముకాదు, ప్రకృతి అంతయూ విప్పబడినది; గాలి చెట్లను కుదిపివేసినది, కుదిపివేసినది, చివరకు చెట్టు సంతోషించి గంతులు వేయువరకు కుదిపి వేసినవి. ప్రవక్తయగు కాపరి, వారు కొండమీద, గ్రంథములోని ప్రతి పేరును విమోచించు టను వారు చూసియున్నారు! మరియు వారియొక్క సొంతస్వభావము విమోచించబడుటను వారు చూచియున్నారు వారు కేకలు వేశారు, వారు గంతులు వేశారు. మరియు ప్రపంచము ఒక భూకంపములోనికి వెళ్ళిపోయినది. పర్వతములు బ్రద్దలైనవి, బండలు విరిగిపోయినవి. మరియు సూర్యుడు అస్తమించెను. సమస్తమును జరిగినది. ఏ కూడికలోవలెనే, ఆ గొప్పకాపరి నీకు తన్ను బయలుపర్చుకొన్నప్పుడు, “అది సమాప్తమైనది”. (2)

దేవుడు ఆ దేహము క్రిందికి చూచినప్పుడు... ఆత్మ ఆయనను విడిచిపెట్టినది, గెత్సెమనె తోటలో, ఒక మనిషివలె ఆయన చనిపోవలసియుండెను (యోహాను 19:25 - 30). గుర్తుంచుకోండి, స్నేహితులారా, ఆయన దానిని చేయవలసిపని లేదు. అది దేవుడై యున్నాడు. దేవుడు ఆ శరీరమును అభిషేకించియున్నాడు, అది మానవదేహమై యున్నది - (రోమా 8:3-4). ఆయన దేవుడిగా అక్కడకు వెళ్ళియుంటే, అలాటి మరణమును ఆయన ఎన్నడూ మరణించేవాడుకాదు; దేవునిని నీవు చంపలేవు. అయితే ఆయన దానిని చేయవలసినపనిలేదు. ఆయన నీతో అక్కడకు వెళ్ళియున్నాడు. చూడు, దేవుడు పెండ్లి కుమారుని నుండి పెండ్లికుమార్తెను ఇంకనూ వేరుచేసి యుండలేదు. కాబట్టి దేవుడు క్రీస్తు యొక్క శరీరము వైపు క్రిందికి చూసినపుడు, ఆయన ఇద్దరిని పురుషుని మరియు స్త్రీని ఆయన చూసి యున్నాడు. అది అంతయూ ఒక్క శరీరములో విమోచించబడియున్నది. చూడండి?

వారు ఒక్కటై యున్నారు, అదే, అదే వాక్యము. అదే వాక్యము, పెండ్లికుమారుని గూర్చి మాట్లాడినది, పెండ్లికుమార్తెను గూర్చి మాట్లాడుతుంది..

మంచిది, ఎలా తనను గూర్చి వాగ్దానము చేయబడిన సమస్తమును ప్రతక్షపర్చ కుండా పెండ్లికుమార్తె యుండగలదు? పెండ్లికుమారుడు వచ్చినపుడు, ఆయన పెండ్లి కుమార్తెగా యుండడా? అయితే ఆయన సమస్తమును చేసినపుడు, మరణము నుండి సహితము తన్నుతాను స్వయముగా లేపుకొనుటను ఋజువు చేసినపుడు, ఆలాగుననే పెండ్లి కుమార్తెయూ సమస్తమును చేయదా, ఖచ్చితముగా ఈ చివరిదినములలో వాక్యములో చెప్ప బడియున్నట్లుగా, ఆమె వాక్యముగా యుండదా? ఆమె తిరిగి మాలాకీగుండా తిరిగి వెళ్ళదా? సొదొమలో ప్రత్యక్షపర్చబడి యున్నట్లుగా ఆమె తిరిగి దానిని ప్రత్యక్షపర్చదా? అప్పుడు యున్నట్లుగా లోకము ఖచ్చితముగా యుండదా? ఈ కార్యములన్నియూ దేవుని వాక్యము నుండి మనకు తెలియపర్చబడిన ఒక పరిపూర్ణమైన ఋజువుకాదా?.

అయితే దేవుడు పెండ్లికుమారునిలో పెండ్లికుమార్తెను ముందే చూసి యున్నాడు. హల్లెలూయ చూడండి, ఆయన భార్యను రక్షించుకొనుటకు, ఆదామువలె, అతడు ఆమెతో వెళ్ళవలసియుండెను, ఆదాము ఏమిచేసియున్నాడో అతడు ఎరిగియుండెను; హవ్వ ఏమిచేయుచుండునో ఆమె ఎరుగకుండెను, అయితే ఆదాము తన భార్యతో బయటకు నడిచివెళ్ళిపోయెను. చూడండి? మరియు యేసు తన భార్య యొక్క స్థానమును తీసుకొని ఆమెకొరకు పాపముగా చేయబడెను. గుర్తుంచుకోండి, ఆయన నీవలె మారాడు, ఆయన స్థానములో నీవు నిలబడునట్లుగా, ఆయన నీయొక్క శిక్షలో నిలబడెను. ఎలాటి ప్రేమ! ఎలాటి సహవాసము! మనము దానిని ఎలా కాదనగలము! మనము ఆయనను ప్రేమించకుండా, ఏదైనా ఎలా చేయగలము, స్నేహితుడా? (3)

Reference:

[1] "That Day On Calvary", (60-0925), pg. 7-8, 14-19.

[2] Why It Had To Be Shepherds" (64-1221), par. 181-182.

[3] "It Is The Rising of the Sun" (65-0418M), pg. 34-35.

Spiritual Building Stone No. 4 (new 2010) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany.

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material,““until every predestinated seed of God has heard it. (Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, A.P., Pin-521 230.
Cell: 96033 51718

First Print: June 2015, 1000 copies)